ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 17.03.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు రెండో రోజు ప్రారంభమయ్యాయి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగుతోంది.

2. అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

3. ప్రభుత్వ హామీల అమలుపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖండించారు. ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని తాము లెక్కలతో సహా నిరూపిస్తామని స్పష్టం చేశారు.

4. రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద భారీ నిరసన చేపట్టారు.

5. ఆర్థిక, సామాజిక వృద్ధికి రవాణా వ్యవస్థలే కీలకమని, ఆధునిక, స్థిరమైన మొబిలిటీ వ్యవస్థను నిర్మించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

**భట్టి – శ్రీధర్ బాబు**

గవర్నర్ ప్రసంగానిక ధన్యావాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు బమ్మెర పోతన పద్యంతో మొదలు పెట్టి స్వయంగా ముఖ్యమంత్రి సంతకం చేసిన ఆరు గ్యారెంటీల ఫైల్ దోరకపోవడం దురదృష్టకమన్నారు. ఆరు గ్యారెంటీలు 100రోజుల్లో నెరుపేరుస్తామన్న హామీకి సమాధానం చేప్పాలన్నారు. అత్మ స్తూతి

పరనింద తరహాలో కాంగ్రెస్ వైఖరి ఉందని విమర్శించారు. దీనికి సమాధానం చేస్తూ.. భట్టి విక్రమార్క సన్న బియ్యాన్ని 6 లక్షల కుటుంబాలకు అందిస్తున్నామని సుమారు 22 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు అందించడం ద్వారా చరిత్రలో నిలిచిపోయే విధంగా కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

**బైట్ – భట్టి విక్రమార్క**

మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూజాతీయ పార్టీగా కాంగ్రెస్ పార్టీ బాధ్యతయుతమైన పాత్ర పోషిస్తుందన్నారు.

**బైట్ ... శ్రీధర్ బాబు**

**ఎంఎస్ఎం**

**ప్రభుత్వ విప్**

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని దేవరకొండ శాసన సభ్యుడు బాలు నాయక్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతిని అరికట్టేందుకు ఈగల్ ద్వారా కృషి చేస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి కూడా రాని ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ.. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల సంక్షేమానికి దోహదపడుతున్నాయని అన్నారు.

**ఎంఎస్ఎం**

**బీజేపీ - నిరసన**

రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద భారీ నిరసన చేపట్టారు. బషీర్‌బాగ్ నుంచి రైతుల వినతిపత్రాలతో

తోపుడు బండిపై పాదయాత్రగా బయలుదేరిన ఎమ్మెల్యేలను గన్‌పార్క్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు ఆ దరఖాస్తులను తలపై పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. సభ లోపలికి వినతిపత్రాలను తీసుకెళ్లేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు అసెంబ్లీ లాబీలో పోలీసులు ఎమ్మెల్యేల నుండి ఆ దరఖాస్తులను తీసుకుని, తామే లోపలికి పంపిస్తామన్నారు. పోలీసుల తీరుపై బీజేపీ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

డెస్క్

**హరీష్ రావు లేఖ**

సిద్దిపేట అభివృద్ధి కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన వెయ్యి 70 కోట్ల రూపాయల నిధులను పునరుద్ధరించాలని కోరుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 27 నెలల తర్వాత తొలిసారి సిద్దిపేటకు వస్తున్న సీఎంకు స్వాగతం పలుకుతూనే, నియోజకవర్గంపై ప్రభుత్వం చూపిస్తున్న వివక్షను ఆయన ఎండగట్టారు. గతంలో మంజూరైన నిధులను రద్దు చేయడం వల్ల రెండేళ్లుగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, చేసిన పనులకు కూడా బిల్లులు చెల్లించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రగతిపై శీతకన్నుతో వ్యవహరించకుండా, ఆగిన పనులను వెంటనే ప్రారంభించి నిధులు విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. రాజకీయాల కంటే ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యతనిచ్చి తన గౌరవాన్ని కాపాడుకోవాలని ముఖ్యమంత్రికి సూచించారు.

డెస్క్

**BREAK**

**బీజేపీ - రాంచందర్ రావు**

బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బీహార్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావడం దేశవ్యాప్తంగా ప్రతి బిజెపి కార్యకర్తకు గర్వాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. బాంకీపూర్ నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నితిన్ నబిన్ కు ఉన్న అపారమైన శాసనసభ అనుభవం, బలమైన సంస్థాగత నైపుణ్యం, ప్రజా సేవ పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధత పార్టీని అన్ని స్థాయిలలో నిరంతరం బలోపేతం చేస్తాయని ఈ మేరకు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

**డెస్క్**

**ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి**

కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కోసం అదనపు భూమిని కేటాయించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి విస్తరణ, ఆడిటోరియం, ట్రామా కేర్ సెంటర్, స్టాఫ్ క్వార్టర్స్, అలాగే 32 పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్ల ప్రతిపాదన దృష్ట్యా భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు అవసరమవుతాయని వివరించారు. ఇందులో భాగంగా మొత్తం 33 ఎకరాలు అవసరమని.. ప్రస్తుతం ఉన్న 7 ఎకరాలకు అదనంగా 26 ఎకరాలను కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న 140 ఎకరాల నుంచి భూమి కేటాయించాలని కోరారు. అలాగే మెడికల్ కళాశాలకు 60 అడుగుల వెడల్పుతో అప్రోచ్ రోడ్డును మంజూరు చేయాలని కూడా సీఎంకు విన్నవించారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

**పీటీసీ - కామారెడ్డి**

**ముఖ్యమంత్రి - సిధారెడ్డి**

ప్రముఖ కవి నందిని సిధారెడ్డికి 2025 కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. 'అనిమేష' కవితా

సంపుటి ద్వారా కరోనా కష్టాలను, మానవ సంబంధాలను హృద్యంగా ఆవిష్కరించారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, ఆధునిక సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప మానవతావాది సిధారెడ్డి అని సీఎం ప్రశంసించారు.

**డెస్క్**

**తుమ్మల నాగేశ్వరరావు**

భద్రాచలం ఆలయ అభివృద్ధిలో భాగంగా సుమారు 300 కోట్ల రూపాయలతో పనులకు శ్రీకారం చుట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడతలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భద్రాద్రి ప్రాకారం నిర్మాణ పనులకు శ్రీ రామ నవమి రోజున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి తుమ్మల తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం- భద్రాచలం మధ్య ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనుకూలమైన భూమిని గుర్తించాలని కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో చేయవలసిన ఏర్పాట్లపై కూడా కలెక్టర్ కు మంత్రి తుమ్మల.. దిశా నిర్దేశం చేశారు.

**పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం**

**పొన్నం ప్రభాకర్**

ఆర్థిక, సామాజిక వృద్ధికి రవాణా వ్యవస్థలే కీలకమని, ఆధునిక, స్థిరమైన మొబిలిటీ వ్యవస్థను నిర్మించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఇవాళ హైదరాబాద్ HICC నోవొటెల్‌లో నిర్వహించిన సెకండ్ నేషనల్ మొబిలిటీ సమ్మిట్-2026ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా రవాణాను బలోపేతం చేయడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను వేగవంతం చేయడానికి 2026 చివరి వరకు 100 శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఛార్జీలను

మాఫీ చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన ప్రయోజనాలను ఈవీ కొనుగోలుదారులకు అందించామని పేర్కొన్నారు. స్మార్ట్ టెక్నాలజీలు, మెట్రో కనెక్టివిటీ, క్లీన్ లాస్ట్-మైల్ మొబిలిటీ ద్వారా పట్టణ రద్దీని తగ్గించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**డెస్క్**

**ప్రధానమంత్రి కిసాస్ సమ్మాస్ నిధి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిధులు, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయడంతో పాటు వ్యవసాయ అవసరాలకు చాలా ఉపయోగపడుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా మల్యాల గ్రామానికి చెందిన లబ్ధిదారు పీసరి వెంకటేష్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ - పీసరి వెంకటేష్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**